ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
3★★
సోమవారం 9 సెప్టెంబరు 2024



మారిన ప్రణాళిక

- 13వ తేదీన ఓటర్ల ముసాయిదా విడుదల
- 14 నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలు
- 18న జిల్లా స్థాయిలో 19న మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు
- 28న వార్డుల వారీగా ఓటరు తుది జాబితా ప్రకటన
- పంచాయతీ రిజర్వేషన్లపై వీడని ఉత్కంఠ

జగిత్యాల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన కసరత్తులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో నిర్ణ యించిన షెడ్యూల్ ప్రకారం కాకుండా తాజాగా షెడ్యూల్ మారుస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, పాలక వర్గం పదవీ కాలం ఈ యేడాది ఫిబ్రవరిలో ముగిసింది. ఈ మేరకు పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఓటర్ల జా బితా తాయరీలో నిమగ్నమయ్యారు.

• మారిన షెడ్యూల్..

ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈనెల 13వ తేదీన వార్డుల వారీగా ఓటర్ల ముసాయిదా ప్రకటిస్తారు. 14 వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ జరుపుతారు. 18వ తేదీన జిల్లా స్థాయిలో జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో, 19వ తేదీన మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశాలు నిర్వహించి సందేహాలు, అభ్యంతరాలపై చర్చిస్తారు. ఈనెల 26వ తేదీన పంచాయతీ అధికారులు అభ్యంతరాలపై తుది నిర్ణయం తీసుకుం టారు. 28వ తేదీన వార్డుల వారీగా ఓటరు తుది జాబితాను ప్రకటిస్తారు. ఒక్కో వార్డులో 650 మంది ఓటర్లుండే విధంగా తయారు చేస్తున్నారు. అంతకంటే ఎక్కువ ఓటర్లు ఉంటే అదనంగా పోలింగ్ కేం ద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒక పోలింగ్ కేం ద్రంలో ఉండేలా జాబితా రూపొందిస్తున్నారు.

Revised Schedule

Sl. No.	Stages of Preparation and Publication of Electoral Rolls of Gram Panchayats	Schedule
1.	Preparation of Draft Photo Electoral Rolls Gram Panchayats, duly indicating the Ward Division and display at Gram Panchayat and Mandal Praja Parishad office on:	13.09.2024
2.	a) Meeting with representatives of Political Parties at District level by the District Election Authorities:	18.09.2024
	b) At Mandal level by concerned MPDOs:	19.09.2024
3.	Receipt of objections if any on re-arrangement of Rural Assembly voters in to Ward and Gram Panchayat Electoral Rolls:	From 14.09.2024 to 21.09.2024
4.	Disposal of objections by the DPO:	26.09.2024
5.	Final Publication of Photo Electoral Rolls of Gram Panchayats duly indicating Ward Division by the District Panchayat Officer:	28.09.2024

• పల్లెల్లో ప్రారంభమైన సంప్రదింపులు...

పంచాయతీ ఎన్నికల అంశం తెరపైకి రావడంతో ఇప్పటికే స్థానిక నేత ల్లో జోష్ వచ్చింది. ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబం ధించి ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. పాత రిజర్వేషన్లను అలా గే కొనసాగిస్తారా..?లేదా...? అనేది తెలియక అయోమయానికి గురవుతు న్నారు. తమకు అనుకూల మైన రిజర్వేషన్లు వస్తే పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే జిల్లా, మండల స్థాయి నాయకులతో సంప్ర దింపులు జరుపుతు న్నారు. సర్పంచుల పదవీ కాలం గత ఫిబ్రవరితో ముగిసింది. మండల, జిల్లా పరి షత్తుల పదవీ కాలం జూలై 3వ తేదీతో ముగిసింది. గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ ల కతీతంగా కావడంతో ముందుగా వాటిని నిర్వహిస్తే జిల్లాలో అన్ని పంచా యతీల్లో పోలింగ్ జరగనుంది.

• మూడు విడతలో పోలింగ్‌కు కసరత్తులు..

జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహిం చడానికి అధికారులు కసరత్తులు చేస్తున్నారు. 2019లో మూడు విడతల్లో ఈ ఎన్నికలను నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల తర్వాత మండల, జిల్లా పరిషత్తు ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉంది. ఇవి పార్టీల గు ర్తులతో పోటీ చేయనున్నారు. గత ఎన్నికల్లో 18 మండలాల్లో ఎన్నికలు జ రిగాయి. కొత్తగా బీమారం, ఎండపల్లి మండలాలు ఏర్పడ్డాయి. అందువల్ల ఇరవై మండలాల్లో ఎన్నికలను నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 382 గ్రామ పంచాయతీలు, 3,512 వార్డులకు ఎన్నికలను నిర్వహించ డానికి పం చాయతీ అధికారులు కసరత్తులు చేస్తున్నారు.

• 200 మందికి ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం

ఓటర్ల సౌలభ్యం కోసం 200 ఓటర్ల వరకు ఒక పోలింగ్ కేంద్రం ఏ ర్పాటు చేయనున్నట్లు తెలిసింది. దీనికోసం ఒక ప్రిసైడింగ్ అధికారి, పో లింగ్ ఆఫీసర్‌ను నియమించాల్సి ఉంటుంది. 200 నుంచి 400 వరకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు సహాయ అధికారులు, 401 మంది ఓటర్ల నుంచి 650 మంది ఓటర్ల వరకు ఒక ప్రిసైడింగ్ అధికారి, మరో ముగ్గురు సహాయ అధికారులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తు న్నారు. జిల్లాలో ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ సిబ్బంది వివరాలు సేక రించారు. ఉద్యోగుల సంఖ్య సరిపోని పరిస్థితి ఉన్నట్లయితే ప్రభుత్వ రంగ సంస్థలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్ , గురుకులాలు, ఎయిడెడ్ పాఠశాల లు, ఇతర సంస్థల సిబ్బందికి విధులు కేటాయించనున్నారు. ప్రతి వార్డుకు ఒక పోలింగ్ కేంద్రం ఉంటుంది. ప్రతి కేంద్రంలో ఒక బ్యాలెట్ బాక్సు వార్డు సభ్యుడి ఎంపికకు, మరో బ్యాలెట్ బాక్సు సర్పంచి ఎన్నికకు ఏర్పా టు చేస్తారు. ఇవే లెక్కలు సరిచూసి బ్యాలెట్ బాక్సులను అధికారులు అంచనా వేశారు. బాక్సుల కొరత లేకపోవడంతో ఎలాంటి సమస్యలేదని అధికారులు అంటున్నారు.

• మద్దతుకు ప్రయత్నం...

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న సమాచారంతో గ్రామాల్లో ఆశావ హుల సందడి నెలకొంది. సర్పంచ్, ఎంపీ టీసీ, జడ్పీటీసీ, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేయాలనుకునే వారు సన్నద్ధ మవుతు న్నారు. ఈ విషయాన్ని వారు పార్టీ ముఖ్య నాయకులతో వివరి స్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన విషయాన్ని తెలియ జేస్తూ..బరిలో నిలిచేందుకు మద్దతు కూడగడుతున్నారు. మండల పరిష త్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పార్టీ తర ఫున పోటీ చేయాల్సి రావ డంతో టి కెట్ కోసం ప్రయ త్నాలు చేస్తున్నారు. ఈ మేరకు అధిష్టానం, ముఖ్యనా యకులతో టచ్‌లో ఉంటున్నారు. మూడు ప్రధా న రాజకీయ పక్షాల అభ్య ర్థులు బరిలో దిగే అవకాశం ఉంది. గతంలో పోటీ చేసి ఓటమి పాలయిన వారు, కొత్తగా పోటీ చేయాలనే ఆలోచన ఉన్న నేతలు ఈ పదవులపై కన్నేసి ఉంచుతున్నారు. అటు గ్రామ పంచాయతీ, ఇటు మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు సమీపిస్తుండడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది.

జిల్లాలో 7,14,761 మంది ఓటర్లు...

జిల్లాలో కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాలు ఉండగా గత నెల 16వ తేదీ నాటికి 7,14,761 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 3,71, 512 మంది పురుషులు, 3,43,213 మంది మహిళలు, 36 మంది ఇతరులు ఉన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో 2,46,350 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 1,16,898 మంది పురుషులు కాగా, 1,29,448 మంది మహిళలు, నలుగురు ఇతరులు ఉన్నారు. ధర్మపురి నియో జకవర్గంలో 2,31,053 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 1,12,585 మంది పురుషులు కాగా, 1,18,461 మంది మహి ళలు, ఏడుగురు ఇతరులు ఉన్నారు. జగి త్యాల నియోజక వర్గంలో 2,37,358 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 1,13,730 మంది పురుషులు కాగా, 1,23,603 మంది మహిళలు, 25 మంది ఇతరులు ఉన్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే..

- రఘువరన్, జిల్లా ఇన్‌చార్జి పంచాయతీ అధికారి



పంచాయతీ ఎన్నికలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఇప్పటికే ఇందుకు అవసరమైన పలు సమాచారాలను ప్రాథమికంగా సేకరించాము. ప్రభుత్వం ఎప్పుడు ఎన్ని కలు నిర్వహించడానికి నిర్ణయించిన పకడ్బందీగా పూర్తి చేయడానికి అవ సరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నాము.

మళ్లీ తెరుచుకున్న శ్రీరాంసాగర్ గేట్లు

జగిత్యాల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మళ్లీ తెరుచుకున్నాయి. ప్రాజెక్టు పూర్తి నీటి నిలువ సామర్థ్యం 80.500 టీఎంసీలు కాగా 80.053 టీఎంసీలకు చేరుకున్నది. ప్రాజెక్టుకు 89,377 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండడంతో 20 గేట్లను ఎత్తి 62,480 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. వరద కాలువ ద్వారా 18 వేల క్యూసెక్కులు, ఇతరాలకు 8,537 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు గేట్లను ఎత్తి గోదావరి లోకి నీటిని వదులుతున్నందున నదీ పరిసర ప్రాంతాల్లోని ప్రజలందరూ అప్ర మత్తంగా ఉండాలని, ప్రధానంగా రైతులు, చేపలు పట్టేవారు, పశువుల కాప రులు నది లోకి దిగవద్దని అధికారులు కోరుతున్నారు.

హైడ్రా పేరుతో ప్రభుత్వం రాజకీయం

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 8: రాష్ట్ర రాజధానిలో అక్రమణనిర్మాణల కూ ల్చివేతపై హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రాజకీయం చేస్తోందని మాజీ మం త్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా నోటీసులు ఇచ్చి కూల్చి వేయాలన్నారు. అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలు కూల్చే స మయంలో గతంలో ఇదే రేవంత్ రెడ్డి అడ్డుకున్నారని, కేవలం మూసి నదిపైనే సుమారు 13,500 అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, అవన్నీ పేదలకు సంబం ధించినవే నన్నారు. వీటితోపాటు అనేక చెరువులు అక్రమణలకు గురయ్యా య న్నారు. పగ తీర్చుకోవడమే లక్ష్యంగా హైడ్రా కూల్చివేతలు సాగుతున్నాయ న్నారు. నిజాయితీగా చేయాలంటే లక్షల్లో అక్రమ నిర్మాణాలు హైద్రాబాద్‌లో ఉన్నాయ ని గుర్తు చేశారు. చట్టపరిధికి లోబడి పనిచేయాలని సుప్రీంకోర్టు పేర్కొందని గుర్తు చేశారు. కూల్చివేతలపై రేవంత్‌రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ రావు

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 8: తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, పోలీ సులతో ఇబ్బందులు ఎదురుకున్న , కేసులపాలైన ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర శాఖ తెలంగాణ జిల్లాల చైతన్య యాత్ర సోమవారం జగిత్యాల జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఫోరం నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి, పోస్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు కరీంనగర్ రోడ్డులో గల మున్సిపల్ పార్కులో అమరవీరుల స్థూపం వద్ద ని వాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఉద్యమకారులకు సంభందించి ఒక అంశం పెట్టినప్పటికీ కార్యాచరణ అమలులో జాప్యం జరుగుతుందన్నారు. సెప్టెంబ రు 27న సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో నిర్వహించే ఉద్యమకారుల ఆత్మీయ ఘనసన్మానానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు జవ్వాజి శంక ర్, చింతల గంగాధర్, దావ సురేష్, నక్క గంగాధర్, సిరికొండ సింగారావు, గర్షకుర్తి రమేష్, చందసాయి, పడిగెల రవీందర్‌రెడ్డి, చాంద్‌పాషా, చుక్కగం గారెడ్డి, కళాకారుల బృందం సభ్యులు నటరాజ్ తదితరులున్నారు.

ఘనంగా ప్రపంచ ఫిజియో థెరపీ దినోత్సవం



జగిత్యాలలో వేడుకలను నిర్వహిస్తున్న ఫిజియో థెరపీ వైద్యులు

జగిత్యాల, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రపంచ ఫిజియో థె రపి దినోత్సవాన్ని ఆదివారం పలువురు ఫిజియో థెరపీ వైద్యులు ఘనంగా ని ర్వహించారు. పట్టణానికి చెందిన భగినీ నివేదిత సేవా సమితి కార్యాలయం లో వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రు ల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సేవా సమితి నిర్వహణకు ఒక్క రోజు అయ్యే ఖర్చును వైద్యులు అందించారు. ఈ సందర్భంగా ఫిజియో థెరపీ వైద్యులు మాట్లాడారు. ఫిజియో థెరఫి వల్ల దీర్ఘకాలిక రోగాలను సైతం తగ్గిం చే అవకాశాలున్నాయన్నారు. అవయవాల నొప్పుల నివారణకు ఫిజియో థెరఫి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరఫిస్ట్ అసోసియేష న్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్, ఫిజియో థెరపీ వైద్యులు శివ, గంగాధర్, అ జీమ్, యాకుబ్, ప్రశాంత్, అజారోద్దిన్, హరీశ్, రమ్య, లక్ష్మీ, భావన, తబస్సుం, మనీషా, దీపిక పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా కమిటీ ఎన్నిక

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 8: పీఆర్టీయూ టీఎస్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గంను ఆది వారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జిల్లా అధ్యక్షులుగా బోయి నిపెల్లి ఆనందరావు, ప్రధాన కా ర్యదర్శిగా యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా కన్న వేణి మల్లారెడ్డి, దన్నపునేని గోపా ల్‌రావు, సంగనభట్ల ప్రశాంతి, ఉ పాధ్యక్షులుగా అడ్లగట్ల శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, కట్ల రమేష్, అ ప్పిడి సత్యనారాయణరెడ్డి, బూ రు గుపెల్లి నర్సింహారావు, గూడూరి శ్రీదేవి, కార్యదర్శులుగా దొంతి సతీ ష్, నడిగడ్డ రాజు, ఈగ శ్రీధర్, హరినాథ్, అనుమల నరేంధర్, ప్రేమలతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన అమర్నాథ్‌రెడ్డి, ఆనందరావు

●జిల్లాలో యూటీఎఫ్ సంఘ పూర్వ అధ్యక్షుడు తోట రాజేష్ ఆదివారం యూటీఎఫ్ సంఘానికి, సభ్యత్వానికి రాజీనామా చేసి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి సమక్షంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనందరావు, అమర్నాథ్‌రెడ్డి సమక్షంలో పీఆర్టీయూలో చేరగా, ఆయనకు సంఘ సభ్యత్వంను అతిథుల చేతులమీదుగా అందజేశారు.

విద్యా కమిషన్ ఏర్పాటు హర్షణీయం

రాయికల్, సెప్టెంబరు 8: తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో విప్లవా త్మకమైన మార్పులు తీసుకువచ్చే విధంగా విద్యా కమిషన్ ఏర్పాటు చేయడా న్ని స్వాగతిస్తున్నామని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ పేర్కొన్నారు. ఆయన మా ట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి అవగాహన ఉందన్నారు.

పీసీసీ చీఫ్ ఎంపికపై జువ్వాడి సోదరుల హర్షం

కోరుట్ల, సెప్టెంబరు 8 : పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ని యమాకంపై కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌చార్జి జువ్వా డి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ధర్మపురి దే వాలయ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు జువ్వాడి కృ ష్ణారావు హర్షం ప్రకటించారు. ఆదివారం స్థానిక విలేకర్ల తో ఫోన్ ద్వార మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వ హణ అధ్యక్షుడుగాలతో పాటు వివిధ హోదాలో పని చే సిన మహేష్ గౌడ్‌కు పీసీసీ చీఫ్‌గా నియమించడం అ భినందనీయమన్నారు. రాష్ట్రంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో అధిక స్థానాలు సా ధించి మరింత బలోపేతనం అవుతుందని అన్నారు.

బియ్యపు గింజలపై నృసింహ నామాలు

ధర్మపురి, సెప్టెంబరు 8: మిర్యాగూడకు చెందిన గేయ వర్షిని అనే భక్తురాలు ధర్మపురి లక్ష్మీ నృసింహ నామాలు బియ్యపు గింజలపై రాసి ఆదివారం స్వామి వారికి సమ ర్పించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి స్వాతి నక్ష త్రం సందర్భంగా మిర్యాలగూడకు చెందిన వినోద్‌కు మా ర్-శ్రీలక్ష్మీల కూతరు గేయవర్షిని 41 రోజుల పాటు మౌన దీక్షలో ఉండి బియ్యపు గింజలపై నృసింహ నామాలు రా శారు. అనంతరం దేవస్థానానికి ఆమె అందించగా ఆల య ఈవో శ్రీనివాస్ ఆమెకు స్వామి శేషవస్త్రం, ప్రసాదా లు, చిత్రపటం బహూకరించి సత్కరించారు.

రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

●మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
●రాష్ట్ర ప్రభుత్వం మేల్కోవాలని హితవు


సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 8: రాష్ట్రంలో విజృంభిస్తున్న విషజ్వరాలు ప్రజ ల ను ఆందోళనకు గురిచేస్తున్నందున రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేం ద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డెంగ్యూ, చి కెన్‌గున్యా, విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతుంటే నిమ్మకునీరెత్తనట్లు వ్యవహ రించడం విచారకరం అన్నారు. ఆగస్టు నెలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ చెప్పిన లె క్కల ప్రకారం రాష్ట్రంలో 4,459 డెంగ్యూ కేసులు నమోదైనట్లు పేర్కొన్నారని, డెం గ్యూ మరణాలు లేనప్పుడు పత్రికల్లో డెంగ్యూతో ప్రజలు చనిపోతున్నారనే వార్త లు రావడం పట్ల ప్రభుత్వం మౌనం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించా రు. జగిత్యాల జిల్లాలోనే దాదాపు 50వేల మందికిపైగా విషజ్వరాల భారిన పడ్డా రని, 20మందికిపైగా డెంగ్యూ, విషజ్వరాల బారిన పడి చనిపోయారన్నారు. జి ల్లాలో విషజ్వరాలు తాండవం చేస్తుంటే ఏ ఒక్క ఆసుపత్రిని ఒక మంత్రి, బా ధ్యులైన ప్రజాప్రతినిధి కూడా పరిశీలించిన దాఖలాలు లేకపోవడం ప్రభుత్వ పని తీరు, బాధ్యతారాహి త్యానికి నిదర్శనం అన్నారు. విషజ్వరాలు వచ్చిన రోగులకు అందించేందుకు ఆసుపత్రుల్లో మందులు కూడా లేవని, రోగులే మందులను బ యట నుంచి కొనుగోలు చేసుకోవాల్సి రావడం దురదృష్టకరం అన్నారు. కేసీఆర్ హయాంలో ఆసుపత్రుల్లో ఉంచిన బఫర్ స్టాక్ మందులే ఇన్నాళ్లు వినియోగిస్తూ వచ్చామని, బఫర్ స్టాక్ పూర్తవడంతో మందుల కొరత తీవ్రంగా ఏర్పడిందని వై ద్య సిబ్బందే పేర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని విష జ్వరాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. అంతకు ముందు మాజీ జడ్పీ చై ర్‌పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్ర తి గ్రామంలో పచ్చదనం పరిశుభ్రతతో జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింద న్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాపాలన పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. ఈ సమావేశంలో జ డ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, మాజీ జడ్పీటీసీ మహేష్, మాజీ ఏఎంసీ చైర్మ న్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, కౌన్సిలర్ దేవేందర్ నా యక్, పట్టణ ఉపాధ్య క్షుడు వొల్లెం మల్లేశం తదితరులున్నారు.

వైభవంగా ప్రారంభమైన గణపతి నవరాత్రోత్సవాలు


జగిత్యాలలోని గోల్డెన్‌యూత్ గణనాథుని వద్ద ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, బల్దియాచైర్‌పర్సన్

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 8: జిల్లాలో శనివారం వినాయక నవరా త్రోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని పలు చో ట్ల భారీ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. పద్మ నాయక వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైపాస్ రోడ్ లోగల సాయిబాబా గుడి సమీపంలో గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన 52 అడుగుల మట్టి వినాయకుడితోపాటు, పట్టణంలోని వా ణీనగర్‌లో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 40 అడుగుల మహావినాయకుని మండపాలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సం జయ్‌కుమార్, బల్దియాచైర్‌పర్సన్ జ్యోతి ప్రత్యేక పూజలు చేశారు.

కోరుట్ల : పట్టణంలోని వివిధ దేవాలయాలతో పాటు వివిధ కుల సం ఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శోభాయాత్రతో విగ్రహాలను తీ సుకొచ్చి మండపాలలో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. పట్టణంలోని గాంధీ రోడ్డులో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో గ ణపతి మండపం వద్ద శ్రీరాముడు, కృష్ణుడి విగ్రహాలతో పాటు గణపతి వి గ్రహ ప్రతిష్టాపన చేసి ప్రత్యేక పూజలను అందిస్తున్నారు. లిటిల్ జీనియ స్ పాఠశాలలో గణపతి మండపం వద్ద ఆదివారం పాఠశాల కరస్పాడెంట్ బండి మహాదేవ్ ఆధ్వర్యంలో సరస్వతి పూజను నిర్వహించారు.

ధర్మపురి: ధర్మపురి క్షేత్రంలో వినాయక చవితి పండుగ వేడుకలు శని వారం ఘనంగా నిర్వహించారు. పలు వీధుల్లో వినాయక విగ్రహాలను ఊ రేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్టించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మ ధ్య భక్తి శ్రద్ధలతో పూజించారు. వినాయక విగ్రహ మండపాల వద్ద రాత్రి వేళలో నిర్వాహకులు, యువకులు భక్తి భావంతో మెలగాలని సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐ గంగుల మహేష్ సూచించారు.

మెట్‌పల్లి (ఇబ్రహీంపట్నం) : పట్టణంలోని పలు వార్డులలో వినా యక మండపాలు ఏర్పాటు చేసి అందంగా పూలు, రంగు రంగుల విద్యు త్ దీపాలతో అలంకరించారు. డప్పు చప్పుళ్లతో వినాయక విగ్రహాలను ఊ రేగింపు జరిపారు. అనంతరం మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతి ష్ఠించారు. అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య అర్చన, అభిషేకలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాయికల్: రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామా ల్లో శనివారం వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకు న్నారు. వినాయకుడి విగ్రహాలను డప్పు చప్పుళ్లు, డీజే పాటల మధ్య శో భాయమానంగా ఊరేగింపుగా తీసుకువెళ్లి వాడవాడలా ప్రత్యేకంగా అ లంకరించిన మండపాల్లో ప్రతిష్ఠించారు. వాడవాడల్లో, సంఘ భవనాల్లో మండపాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి వినాయక ఉత్సవ కమిటీలు పోటీ పడ్డాయి. రాయికల్ పట్టణంలో పురపాలక సంఘం, సివిల్ ఇంజనీర్ ల ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు.

●పర్యావరణాన్ని కాపాడాలనే ఆలోచనతో మండలంలోని భూపతి పూర్ గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత ఊరె నర్సయ్య వెదురు బొంగులతో వినాయక విగ్రహాన్ని తయారు చేశాడు.

●మండలంలోని మంగ్యానాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధి లోని లోక్యానాయక్ తండాలో భూక్య నాగేష్ అనే యువకుడు మట్టి గణ పతిని తయారు చేశాడు. సేవాలాల్ మహరాజ్ యువసేన ఆధ్వర్యంలో మట్టి గణపతికి పూజలు నిర్వహించారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు



మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ

హుజూరాబాద్, సెప్టెంబరు 8: జల్సాలకు అలవాటు పడ్డ ఇద్దరు యువకులు గంజాయిని తరలిస్తుండగా శనివారం పోలీసులు పట్టుకున్నారు. స్థానికంగా ఏసీపీ శ్రీనివాస్‌జీ విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రంలోని మలంన్‌గిరి జిల్లాకు చెందిన తనుగుల అర్జున్, సుభాష్‌సీసా అనే ఇద్దరు వ్యక్తులు ఇంటర్మీడియట్ మధ్యలోనే ఆపేశారు. ఐదేళ్లుగా గంజాయి పండిస్తూ అక్కడే విక్రయించేవారు. బయట రాష్ట్రాల్లో అమ్మితే ఎక్కువగా డబ్బులు వస్తాయనే భావించారు. గంజాయిని వరంగల్ నుంచి తీసుకొని వస్తుండగా, హుజూరాబాద్ బస్టాండ్ సమీపంలో టౌన్ సీఐ తిరుమల్ గౌడ్, ఎస్‌ఐ యూసఫ్ మహ్మద్ అలీలు తనిఖీ చేశారు. వారి వద్ద 20కిలోల గంజాయి లభించింది. దీంతో ఇద్దరిని అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.. ఈ గంజాయి విలువ రూ. 5లక్షల వరకు ఉంటుందని తెలిపారు. రెండు నెలల క్రితమే 60మంది యువకులకు గంజాయిపై కౌన్సెలింగ్ ఇచ్చావన్నారు. గంజాయి మత్తులో పడి యువకులు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఏసీపీ సూచించారు.

యువకుడి ఆత్మహత్య

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 8: పెద్దపల్లి ఎల్లమ్మ చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని రంగంపల్లికి చెందిన ఆరేపెల్లి జంపయ్య(33) కలెక్టర్ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ క్లర్క్‌గా పని చేస్తున్నాడు. మూడు నెలలుగా జ్వరంతో బాధపడుతున్నాడు. ఆస్పత్రులు తిరిగినా నయం కాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై శుక్రవారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వచ్చాడు. తిరిగి రాకపోవడంతో జంపయ్య అన్న రాజేష్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. శనివారం ఉదయం ఎల్లమ్మ చెరువులో శవమై కన్పించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య సంధ్య, పిల్లలు మన్విత, జశ్వంత్ ఉన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

చొప్పదండి, సెప్టెంబరు 8: పట్టణానికి చెందిన పూదరి లక్ష్మయ్య(50) ఈత చెట్టు పై నుంచి పడడంతో తీవ్ర గాయలయ్యాయి. లక్ష్మయ్య ఆదివారం కల్లు తీయడానికి ఈత చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారీ కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మయ్యను కరీంనగర్‌లోని ప్రవేటు ఆసుపత్రికి తరలించారు.

ఉరి వేసుకుని గృహిణి ఆత్మహత్య

- ఏడేళ్ల కూతురు ముందే ఘటన

కోల్‌సిటీ, సెప్టెంబరు 8: ఏడేళ్ళ కూతురు ముందే ఓ గృహిణి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం గోదావరిఖని విఠల్‌నగర్‌లో చోటు చేసుకున్నది. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు. సుల్తానాబాద్ మండలం మూలసాల గ్రామానికి చెందిన చొప్పరి అంజయ్య తన భార్య మాధవి(28), ఏడేళ్ల కూతురు రితికతో కలిసి గోదావరిఖని విఠల్‌నగర్‌లో నివాసముటున్నారు. అంజయ్య సెంట్రింగ్ లేబర్‌గా పని చేస్తున్నాడు. అంజయ్య కుటుంబానికి ఎండీ యూసుఫ్ అనే వ్యక్తి కుటుంబానికి కొన్నేళ్లుగా దగ్గరి పరిచయం ఉంది. శనివారం అంజయ్య భార్య మాధవి యూసుఫ్‌కు వీడియో కాల్ చేసి తాను చనిపోతున్నానని చెప్పి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తన కూతురు ఏడేళ్ల రితిక ముందే అఘాయిత్యం చేసుకుంది. కాగా ఘటన వివరాలను మాధవి కూతురు రితిక కుటుంబ సభ్యులకు, పోలీసులకు తెలిపింది. తన భార్య మరణం పట్ల యూసుఫ్‌పై అనుమానం ఉందని అంజయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

గరకపై గణపతి విగ్రహం

- సూక్ష్మకళాకారుడి అద్భుత ప్రతిభ

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 8:వినాయక నవరాత్రుల సందర్భంగా గరకపై వినాయక విగ్రహం చెక్కి అందరినీ అబ్బురపరిచాడు పట్టణానికి చెందిన సూక్ష్మకళాకారుడు గుర్రం దయాకర్. గణేషుడికి ఇష్టమైన గరకపై సూక్ష్మగణనాథుడిని తయారుచేశాడు. విగ్రహం తయారు చేయడానికి సుమారు 10గంటల సమయం పట్టిందని దయాకర్ తెలిపారు.


గరకపై గణనాథుడి చిత్రీకరణ

శాంతి కోసమే సాహిత్యం

- పంపాతీరం పుస్తక పరిచయసభలో రచయిత్రి ఓల్గా

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 8: వివక్షలు, అణచివేతలు, హింసలేని శాంతియుత జీవితాల కోసమే సాహిత్యాన్ని సృజిస్తు న్నానని రచయిత్రి ఓల్గా స్పష్టం చేశారు. తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఫిలింభవన్‌లో ఆదివారం జరిగిన పంపాతీరం పుస్తక పరిచయ సభలో ఆమె మాట్లాడారు. దేశంలో పెరుగుతున్న హింస, ఆదివాసీలు, దళితులపై జరుగుతున్న దాడులకు చలించి పంపాతీరం నవల రాశానని అన్నారు. కందుకూరి అంజయ్య, తోట నిర్మలారాణి పుస్తక పరిచయం చేయగా పప్పాల శ్రీరాం ఓల్గా ఐదు దశాబ్దాల సాహిత్య ప్రస్థానాన్ని వివరించారు. పురాణేతిహాసాల పాత్రలను వర్తమానానికి అన్వయిస్తూ అద్భుత సాహిత్యాన్ని ఓల్గా సృష్టిస్తున్నారని కథా రచయిత డాక్టర్ బీవీఎన్ స్వామి అన్నారు. ఇటీవల మరణించిన సాహితీ వేత్తలు డాక్టర్ కె ముత్యం, బండారు అంకయ్య, వడ్డేపల్లి కృష్ణలకు సంతాపం ప్రకటించారు. సాహితీవేత్తలు అన్నవరం దేవేందర్, బూర్ల వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఓల్గాను సన్మానించారు. తెరవే జిల్లా అధ్యక్షుడు సీవీ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాజోజు నాగభూషణం, దామెర లక్ష్మి, కె నాగమణి, పెనుగొండ సరసిజ, సిరిపురం వాణిశ్రీ, దామరకుంట శంకరయ్య, పిఎస్ రవీంద్ర, నడిమెట్ల రామయ్య, కనకం శ్రీనివాస్, నామని సుజనాదేవి, విలాసాగరం రవీందర్, గీతారెడ్డి పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణలో పాల్గొన్న కవులు, రచయితలు

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు..

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)
శ్రీరాంసాగర్	1,05,000	1,26,865	80.5	80.053
ఎల్లంపల్లి	80,232	95,256	20.175	19.202
మిడ్ మానేరు	13.394	26,450	27.54	23.509
ఎల్ఎండీ	34,355	1,297	24.034	21.464

దసరా సెలవుల్లోనే పదోన్నతులు

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 8: దసరా సెలవుల్లోనే జీవో నంబరు 11, 12లను సవరించి 6,500 ప్రాథమిక పాఠశాలలకు హెడ్మాస్టర్ల పోస్టులను సృష్టించి, అర్హత కలిగిన సీనియర ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతుల ద్వారా అవకాశం కల్పించే విధంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా శాఖ సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ పీఎస్ హెడ్‌మాస్టర్ల పోస్టుల మంజూరుతో బీఎడ్ ఎస్జీటీలకు న్యాయం చేస్తామన్నారు. సీపీఎస్ రద్దు విషయాన్ని ఇప్పటికే సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లామని, స్పందించిన సీఎం సీపీఎస్‌ను రద్దు చేస్తామని పీఆర్టీయూ సంఘానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్, కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, దామెదర్‌రెడ్డి, మహేంధర్‌రెడ్డి, కమలాకర్‌రావు, గాయత్రిదేవి, జమునదేవి, సురేఖ, రాజు,చిన్నయ్య, రాజశేఖర్, సత్యనారాయణ, చంద్రప్రకాష్, రవికుమార్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న రఘోత్తంరెడ్డి

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


అమర వీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

గణేశ్‌నగర్, సెప్టెంబరు 8: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ 6వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 27న సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని చేపట్టిన చైతన్య యాత్ర ఆదివారం తెలంగాణ చౌక్ చేరుకుంది. ఈసందర్భంగా శ్రీనివాస్‌కు జిల్లా ఉద్యమకారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా అమరవీరుల స్థూపం వరకు వెళ్లి అమరవీరులకు నివాళులర్పించారు. ఈనెల 27న ఉద్యమకారుల సన్మానసభను నిర్వహిస్తున్నామని, తెలిపారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన సభ గోడపోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కనకం కుమారస్వామి, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఒరుగంటి ఆనంద్, కూల సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ ఆనంద్, టీయుఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఐలీ ప్రసన్న, రాష్ట్ర నాయకులు, జోజిరెడ్డి, సంజీవరెడ్డి, నాయకులు చొప్పరి సుధాకర్, బీజేపీ నాయకురాలు వరాల జ్యోతి, బోగెపద్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

గుజరాత్‌లో గోదావరిఖనికి చెందిన

మహిళా జవాను ఆత్మహత్య

జ్యోతినగర్, సెప్టెంబరు 8: పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన మహిళా బీఎస్ఎఫ్ జవాను బల్ల గంగా భవాని (26) గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్‌లో శనివారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గాంధీనగర్ దంతివాడలో గేట్ డ్యూటీ నిర్వహిస్తున్న గంగా భవాని శనివారం విధులకు హాజరుకాలేదు. బీఎస్ఎఫ్ అధికారులు ఆమె నివసిస్తున్న క్వార్టర్ వద్దకు వచ్చి చూడగా ఉరివేసుకుని కనిపించింది. ఆమె మృతికి గల కారణాలు తెలియరాలేదని, పోస్టుమార్టం అనంతరం తెలిసే అవకాశం ఉన్నదని బీఎస్ఎఫ్ అధికారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గంగాభవాని మృతదేహాన్ని ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు తీసుకువచ్చిన బీఎస్ఎఫ్ అధికారులు అక్కడి నుంచి ఆదివారం ఎన్టీపీసీలోని స్వగృహానికి అధికారులు చేర్చారు. గంగాభవాని మృతదేహానికి బీఎస్ఎఫ్ జవాన్లు, రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, ఎన్టీపీసీ ఎస్సై సతీష్‌లు నివాళులు అర్పించారు. సైనిక లాంచనాలతో గోదావరి తీరంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.


గంగాభవాని(ఫైల్)

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎన్టీపీసీ సుభాష్‌నగర్‌కు చెందిన బల్ల సుబ్రహ్మణ్యం, సరస్వతిల చిన్న కుమార్తె గంగాభవాని. పదో తరగతి వరకు స్థానిక విశ్వభారతి హైస్కూల్‌లో చదివింది. ఇంటర్మీడియెట్ ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో చదివింది. 2021లో గంగాభవాని బీఎస్ఎఫ్‌లో ఉద్యోగం సాధించింది. పశ్చిమ బెంగాల్‌లో విధులు నిర్వహించిన గంగాభవాని ఎనిమిది నెలల క్రితం గాంధీనగర్ దంతివాడకు బదిలీ అయింది. సెలవుపై ఆగస్టు 5వ తేదీ నుంచి ఈనెల 1వ తేదీ వరకు ఎన్టీపీసీకి వచ్చి తల్లిదండ్రుల వద్ద గడిపింది. ఈనెల 2వ తేదీన తిరిగి విధుల్లో చేరింది. కేరళ రాష్ట్రానికి చెందిన ఒక యువకుడితో ఈ ఏడాది డిసెంబరులో వివాహం చేయాలని అనుకున్నామని ఆమె తండ్రి తెలిపారు. కానీ ఇంతలోనే గంగా భవాని ఆత్మహత్యకు పాల్పడడం ఆమె కుటుంబంలో విషాదాన్ని నింపింది.

ఆర్థిక ఇబ్బందులతో ఆర్కిటెక్చర్ ఆత్మహత్య

కోరుట్ల, సెప్టెంబరు 8: పట్టణంలోని తిలక్ రోడ్డు ప్రాంతానికి చెందిన గుంటుక కమలాకర్ (45) అనే ఆర్కిటెక్చర్ ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కమలాకర్ కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో ఆర్కిటెక్చర్‌గా పని చేస్తూ బిల్డింగ్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. గణపతి నవరాత్రి ఉత్సవాలు పాల్గొవడానికి రెండు రోజుల క్రితం కోరుట్ల పట్టణానికి చేరుకున్నాడు. కమలాకర్ ఆదివారం ఉదయం పట్టణంలోని తాళ్ల చెరువు ప్రాంతంలోని గంగమ్మ దేవాలయ ఆవరణలో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు పాల్పడే ముందు ఫోన్ ద్వారా అతడు ఉన్న లొకేషన్‌ను హైదరాబాదులోని మిత్రులకు పంపించాడు.. వెంటనే అక్కడి మిత్రులు కోరుట్లలో ఉన్న మిత్రులకు సమాచారం అందించారు. అక్కడి వెళ్లి చూడగా అప్పటికే కమలాకర్ ఆత్మహత్య చేసుకుని మృతి చెంది ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందులతో పాటు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చనిపోతున్నట్లు కమలాకర్ తన ఫోన్ ద్వార మిత్రులకు, బంధువులకు మెసెజ్ చేసి ఆత్మహత్య పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కమాలాకర్‌కు బార్య జయశ్రీ, కూతురు సిద్ది, కొడుకు ఓంకార్ ఉన్నారు.


కమలాకర్(ఫైల్)

విద్యుదాఘాతంతో వలస కూలీ మృతి

కోరుట్ల, సెప్టెంబరు 8: కోరుట్ల పట్టణంలోని ఝాన్సి రోడ్డులో ఓ భవన నిర్మాణ పనుల వద్ద కూలి పని చేస్తున్న మహారాష్ట్రకు చెందిన వలస కార్మికుడు ఇస్మాయిల్ (39) విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఝాన్సీ రోడ్డులో నూతన భవన నిర్మాణం కోసం ఏర్పాటు చైసిన పిల్లర్ గుంత వర్షం నీటితో నిండి పోయింది. నీటిని తీయడానికి ఇంటి కాంట్రాక్టర్, యజమాని విద్యుత్ మోటర్‌ను ఏర్పాటు చేసి నీటిని తోడుతున్నారు. గుంత సమీపంలో పని చేస్తున్న ఇస్మాయిల్‌కు విద్యుత్ షాక్ తగలడంతో ఇస్మాయిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృత దేహం అందించినట్లు పోలీసులు తెలిపారు.

బహుభాషా కృషీవలుడు ‘నలిమెల’

- తెలంగాణ బతుకు తండ్లాటకు అక్షర రూపం
- తెలంగాణ సాహిత్య సంస్కృతి, ఉనికి కోసం ఆరాటం
- సోదర బాష సాహిత్యాల మిత్రుడిగా గుర్తింపు
- తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కాళోజీ పురస్కారానికి ఎంపిక
- జిల్లా రచయితలు, కవుల అభినందనలు

సిరిసిల్ల/కరీంనగర్ కల్చరల్, సెప్టెంబరు 8: బహుభాషా కృషీవలుడు డాక్టర్ నలిమెల భాస్కర్. కవిగా, రచయితగా, అనువాదకుడిగా, విశ్రాంత ఉపన్యాసకుడిగా ఆయనకు ఎంతో పేరు ఉంది. తెలంగాణ సాహిత్య సంస్కృతి ఉనికిని కాపాడే దిశగా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తనదైన పాత్రపోషించారు. 2013లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మక కాళోజీ నారాయణరావు పురస్కారానికి ఎంపికయ్యారు. పురస్కారంతోపాటు రూ.1.01.116 అందించనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లో బుచ్చమ్మ, రామచంద్రం దంపతులకు భాస్కర్ జన్మించారు. అధ్యాపకుడిగా, సాహిత్య రంగంలో ఎనలేని కృషి చేస్తూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో స్థిరపడ్డారు. తెలుగు, కన్నడ, తమిళ, మళయాల సామెతలపై ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఫిల్, తెలుగు, మలయాళ కుటుంబ సామెతలపై పరిశోధన చేసి ఉస్మానియా నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను పొందారు. తెలుగు అధ్యపకుడిగా 2011లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. 2013 సంవత్సరానికి అనువాద రంగంలో మళయాలం నుంచి స్మారక శశిగల్ నవలను స్మారక శిలలు పేరిట అనువదించి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తరువాత కరీంనగర్ రచయితల్లో రెండోవాడిగా భాస్కర్ నిలిచారు. నలిమెల భాస్కర్ కాళోజీ పురస్కారానికి ఎంపికవడంపై తెలంగాణ రచయితల వేదిక, మానేరు రచయితల సంఘం, జిల్లా రచయితల సంఘం, సిరిసిల్ల సాహితీ సమితి, ఉమ్మడి జిల్లాకు చెందిన కవులు, రచయితలు, సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు అభినందనలు తెలిపారు.


డాక్టర్ నలిమెల భాస్కర్

పలు భాషలపై పట్టు..

మలయాళం, హిందీ, తమిళం, ఉర్దూ, కన్నడ, మరాఠీ, బెంగాళీ, పంజాబీ, సంస్కృతం, ఒరియా, అస్సామీ, గుజరాతీ, ఇంగ్లీష్, తెలుగు భాషలను అవపోసన పట్టిన నలిమెల భాస్కర్ అనువాద రంగంలో కృషి చేస్తూనే తెలంగాణ ఉద్యమంలో యాస, భాషలను పదిలపరుస్తూ పద కోశాలను అందించారు. 2003లో తెలంగాణ పదకోశాన్నిఅందించడంతో పాటు అదే క్రమంలో 2008లో తెలంగాణ భాష వ్యాసాలు, 2017లో తెలంగాణ భాష దేశీయపదాలు, 2019 తెలంగాణ భాష సంస్కృత పదాలు, 2020లో తెలంగాణ భాష తమిళ పదాలు, 2021లో తెలంగాణ భాష క్రియ పదాలు, సంకలనాలను వెలువరిచారు. తెలంగాణ భాష, యాసపై సాహిత్య రంగంలోనే ప్రత్యేక చర్చకు ఊపిరి పోశారు. ఇతర భాషల నుంచి ఎన్నో కథలను అనువదిస్తూ సంకలనాలను వెలువరిచారు. 1993లో నూరేళ్ల పది ఉత్తమ మళయాల కథల సంకలనాన్ని తెచ్చారు. 1996లో కన్నడం, తమిళం, మళయాలం, హిందీ, మరాఠీ, బెంగాలీ భాషల నుంచి అనువదించిన కథలను అద్దంలో గాంధారి పేరుతో సంకలనంగా అందించారు. మన సాహిత్య అభిమానులకు యూరోపియన్, రష్యన్, అమెరికన్, ఆఫ్రికన్ సాహితీవేత్తలు ఎంత ఎక్కువ తెలుసో పొరుగున ఉన్న ఇతర భాషాకారుల గురించి తక్కువగా తెలుసు ఈ నేపథ్యంలో భాస్కర్ ఇతర భాషలకు అనుసంధానంగా వారధిగా నిలిచారు. 1998-99లో 35 వారాలపాటు ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధంలో సాహితీ సుమాల పేరుతో 17వ శతాబ్దానికి చెందిన ఉర్దూ కవి మీర్ నుంచి 20వ శతాబ్దం చివరి వరకు అంకురించి ఆకస్మికంగా మాయమైన కొండ జాతి అక్షరం చూచీ దాకా పరిచయం చేశారు. దీంతోపాటు 1994లో మళయాలం నుంచి మోహన వర్మ మనీ మేకర్స్‌ను ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో బిజినెస్ పత్రికలో సీరియల్‌గా వచ్చింది. కన్నడం నుంచి కుండీ నవల, బెంగాల్ నుంచి అవసానం, జైన్ సాహిత్యాన్ని తెలుగులోకి తెచ్చారు.

● తొమ్మిదో తరగతి నుంచే..

తెలంగాణ ఉద్యమంలో డాక్టర్ నలిమెల భాస్కర్ తనదైన శైలిలో సాహిత్యం వైపు అడుగులు వేశారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లోని శ్రీరామ చంద్రదారుల గ్రంథాలయానికి వెళ్లి వంద లాది డిటెక్టివ్ నవలను చదివారు. ఆ ప్రభావంతోనే 9వ తరగతిలోనే కాలు కదిపాపో కాల్చేస్తా డిటెక్టివ్ నవలను రాశారు. పదో తరగతిలో ఒక పాటను రాశారు. ఆ తర్వాత కామారెడ్డిలో ఇంటర్మీడియెట్ చదివే సమయంలో పుస్తకాలతో దోస్తీ చేశారు. నిజామాబాద్‌లో అగ్నివీణ పత్రికలో త్రివర్ణ పతాక అనే పద్యం అచ్చయ్యింది. 1973-74లో మూడు సాంఘీక నవలలు రాశారు. 1974 డిగ్రీలో ‘నా మానవుడా’ గేయ సంపుటి పుస్తకాన్ని రాశారు. 1976-77లో బీఈడీ చదువుతున్న సమయంలో భాస్కరోక్తులు ప్రచురించారు. 1977లో మంద పేరుతో రాసిన కథ అప్పటి సామాజిక రుగ్మతల నేపథ్యంలో చర్చకు దారి తీసింది. 1978లో ఈ తరం పాటలు, 2000లో సాహితీ సుమాలు సంకలనం, అదే సంవత్సరం తమిళంలోకి తమిళ్ తొట్టక్కల్ తెలుంగు కుయిల్ గళ్ కవిత్వాన్ని అనువదించారు. 2008, 2024లో సుద్దముక్క కవిత్వం, 2010లో భారతీయ సాహిత్య వ్యాసాలు, 2010లో భారతీయ సామెతలు, 2010లో భారతీయ కథలు, దేశ దేశాల కవిత్వం, స్మారక శిలలు, 2016లో నానీ కవి ధైగల్ 2021లో సముద్ర శాస్త్రజ్ఞురాలు, చలన చలనం, ఇక్కడి నేల, 2022లో ద్రౌపతి మళయాళ అనువాద పరిశోధన, జీవ ద్రైవ్యం కవిత్వాన్ని అందించారు. భాస్కర్ సంపాదకత్వంలో బసవ పురాణ పదకోశాన్ని వెలువరిచారు.

ఎన్నో పురస్కారాలు

బహుభాష కోవిదుడిగా, అనువాదకుడిగా తెలంగాణ నుంచి ముందు వరుసలో నిలిచిన డాక్టర్ నలిమెల భాస్కర్ మళయాలంలో అనువాద నవల స్మారక శిలలకు 2013 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నారు. 2014లో తెలుగు యూనివర్సింటీ డాక్టర్ బోయి భీమన్న అనువాద పురస్కారం, 1974లో తెలుగు యూనవర్సింటీ పురస్కారం, 1998లో కళాసాగర్ సిరిసిల్ల పురస్కారం, 1999లో కళాజ్యోతి పురస్కారం 2000లో కవిసమయం పురస్కారం, 2001లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, 2001 బీఎన్ శాస్త్రి పురస్కారం, 2003లో సిరి వెలుగుల పురస్కారం, 2006లో అధికార భాష సంఘం పురస్కారం, 2008లో ద్వానా శాస్త్రి పురస్కారం,. 2010లో ఇండియన్ హైకూ క్లబ్ పురస్కారం, 2015లో డాక్టర్ సినారె, గురజాడ అవార్డు, 2021లో కాళోజీ అవార్డు, 2023లోశ్రీ భాష్యం విజయసారధి పురస్కారం, 2024లో తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రజాకవి, కాళోజీ పురస్కారానికి ఎంపికయ్యారు.

● బాధ్యత పెరిగింది..

- డాక్టర్ నలిమెల భాస్కర్

కాళోజీ పురస్కారానికి ఎంపిక కావడంపై ‘ఆంధ్రజ్యోతి’ డాక్టర్ భాస్కర్‌ను పలకరించింది. ఆయన మాట్లాడుతూ పురస్కారానికి ఎంపికవడంపై చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత కాళోజీ పేరుతో ప్రభుత్వం అవార్డు ఇస్తుండడం ఆనందదాయకమన్నారు. ఈ పురస్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందని, కాళోజీ విశ్వమానవుడని, ఆయనలో అనేక పార్శ్వాలు కనిపిస్తాయని అన్నారు. కాళోజీ కవిత్వంలో సింహభాగం తెలంగాణ కవిత్వమేనన్నారు. పౌర హక్కుల కోసం పోరాటంతోపాటు తెలంగాణ భాషకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక వివిధ సాహిత్య ప్రక్రియల్లో అనేక రచనలు చేశారని కొనియాడారు. ‘నీ భాష నీకు ముద్దు అయితే నా భాష. యాస నాకు ముద్దు, నీ తల్లి భాష గొప్పదైతే నా తల్లి భాష కూడా గొప్పదే’ అని, తెలంగాణ భాషా సరస్వతి రుణం తీర్చుకోవాలని, దీనికి ఇంకా నిర్మాణాత్మకంగా పని చేయాల్సి ఉంటుందని అన్నారు. వర్ధమాన రచయి తలు అధ్యయనం చేయాలని, ఎంచుకున్న ప్రక్రియలో త్రికరణ శుద్ధిగా పని చేయాలని అన్నారు. ఇప్పటి తరానికి శక్తి సామర్థ్యాలు ఎక్కువని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన రీతిలో సద్వినియోగం చేసుకుంటే సాహిత్య లోకానికి మరింత మేలు జరుగుతుందని అన్నారు.

కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలన్నదే బీజేపీ లక్ష్యం

- కాంగ్రెస్ 370 ఆర్టికల్ మళ్లీ తెచ్చే కుట్ర
- రాజకీయాలకు అతీతంగా వరద బాధితులను ఆదుకోవాలి
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్ (కరీంనగర్), సెప్టెంబరు 8: కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలన్నదే నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా కావాలా, ఉగ్రవాద పునరుద్ధరణ కావాలా ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 370 ఆర్టికల్‌ను రద్దు చేసి కశ్మీర్‌ను అభివృద్ధి చేస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర హోదాను ఇవ్వాలని నరేంద్రమోదీ భావిస్తున్నారన్నారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించి దేశంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుతున్నామని బండి సంజయ్ అన్నారు. దేశ పౌరులంతా జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని కోరుకోవడంతో పాటు ప్రతి ఒక్కరు అక్కడికి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకే ఏక్ దేశ్‌మే దో ప్రధాన్, దో విధాన్, దో నిషాన్ నహీ చలేగా అంటూ 370 ఆర్టికల్ రద్దు చేశామ న్నారు. ఉగ్రవాదులతో లింకులున్న పార్టీలతో కాంగ్రెస్ పార్టీ జతకట్టి మళ్లీ 370 ఆర్టికల్‌ను తీసుకు వచ్చి ఉగ్రవాదాన్ని పునరుద్ధరించాలని చూస్తోందని బండి సంజయ్ ఆరోపించారు.


మాట్లాడుతున్న కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

వర్షాలతో నష్టపోయిన ప్రజలను అన్ని విధాలా ఆదు కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వంతు సాయం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాజకీయ విమర్శలను పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా ఉంటూ బాధితులను ఆదుకోవాలని, రాష్ట్ర ప్రజలంతా తమ వంతుగా సాయం అందించాలని బండి సంజయ్ కోరారు.

విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

గణేశ్‌నగర్, సెప్టెంబరు 8: విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం(టీఎల్ఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమాలోచన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ లెక్చరర్ ఫోరంలో విద్యా వ్యవస్థపై రూపొందించిన విధి విధానాల నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద మౌలిక వసతులకు పాఠశాలలకు నిధులు కేటాయించారన్నారు. రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ ఎండీ రియాజ్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థ పటిష్టానికి చర్యలు తీసుకుంటు న్నారన్నారు. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ కత్తి వెంకటస్వామి మాట్లాడుతూ టీఎల్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగా సమస్యలపై మేధావుల సమాలోచన అనే కార్యక్రమాన్ని జిల్లాల వారీగా చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యారంగంలో ఉన్న సమస్యలు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలను జిల్లాల వారీగా క్రోడీకరించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజే యాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. జిల్లాలోని మేధావులు, విద్యావం తులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులు, టీచర్లు లెక్చరర్లు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పురమల్ల శ్రీనివాస్, టిఎల్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి రాజేశ్వర్, గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం ఆంజనేయులు, మాసం రత్నాకర్, రామచం ద్రారెడ్డి, సముద్రాల లింగారావు, దినేష్, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

తీరని శోకం

- విద్యుదాఘాతంతో బాలుడి మృతి
- మిన్నంటిన తల్లిదండ్రుల రోదనలు

హుజూరాబాద్ రూరల్, సెప్టెంబరు 8: వినాయక చవితి వేడుకలను సంతోషంగా జరుపుకుంటున్న ఆ కుటుంబంలో విద్యుత్ ప్రమాదం తీరని శోకం మిగిల్చింది. గ్రామంలో ఏర్పాటు చేసిన గణేశుడి మండపంలో విద్యుత్ బల్బ్ అమర్చుతుండగా విద్యుత్ షాక్‌కు గురై ఓ బాలుడు మృతి చెందాడు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. హుజూరాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో శనివారం స్నేహితులతో కలిసి గణేశ్ మండపంలో పనులు చేస్తుండగా విద్యుదాఘాతంతో ఓ బాలుడు మృతి చెందాడు. పండుగ పూట ఒక్కగా నొక్క కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వంగ వెంకటేష్-లావణ్య కుమారుడు యశ్వంత్(17) ఇంటర్ చదువుతున్నాడు. శనివారం వినాయక చవతి సందర్భంగా గణేశ్ మండపంలో విద్యుత్ బల్బును అమర్చుతున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై ఒక్కసారిగా యశ్వంత్ కుప్పకూలిపోయాడు. పక్కన ఉన్న తండ్రి వెంకటేష్ హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించాడు. పరీక్షించిన వైద్యులు యశ్వంత్ అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యశ్వంత్ మృతి తీవ్రంగా కలిచి వేసిందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ వొడితల ప్రణవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ నాయకులు సొల్లుబాబు తదితరులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.


యశ్వంత్(ఫైల్)

ట్రాక్టర్ కింద పడి బాలుడి మృతి

కోరుట్ల, సెప్టెంబరు 8: కోరుట్ల పట్టణం మాదాపూర్‌కాలనీలో శనివారం జరిగిన రోడ్డు ప్రమా దంలో కాలనీకి చెందిన కారంగుల మహర్షి (5) అనే బాలుడు మృతి చెందాడు. మహర్షి కాలనీలోని తన ఇంటి నుంచి రోడ్డుమీ దికి వస్తున్న సమయంలో అదే దారిలో అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడి తలపైకి టైర్ ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పడి వరకు మహర్షి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపి ఓక సారిగా రోడ్డు ప్రమా దంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మహర్షి తండ్రి సురేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.


మహర్షి మృతదేహం

వంతెన నిర్మాణం ఎప్పుడో..?

- యేటా వర్షాకాలంలో ఇబ్బందులు
- కొట్టుకుపోతున్న కోండ్రికర్ల వాగుపై తాత్కాలిక రోడ్డు
- అవస్థలు పడుతున్న స్థానికులు



వంతెన నిర్మించాలని గ్రామస్థుల నిరసన

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు 8: ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా రహదారులు దెబ్బతిన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఎక్కడికక్కడ రహదారులు కోతకు గురయ్యాయి. దీంతో చాలా గ్రామాల్లో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలకైతే సంబంధాలు కూడా తెగి పోయాయి. భారీ వర్షాలకు మండలంలోని కోండ్రికర్ల గ్రామ శివారులోని వాగుపై ప్రజలు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక రోడ్డు కూడా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వాగుపై వంతెన నిర్మాణం లేక పోవడంతోనే ప్రతి సారి ఈ సమస్య ఏర్పడుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగుపై వంతెన నిర్మాణం ఎప్పుడో పూర్తవుతుందోనని గామస్థులు, ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. గ్రామం నుంచి రైతులు పొలాలకు, పక్క గ్రామాలకు, కథలాపూర్ మండలానికి వెళ్లేదారిలో ఉన్న వాగుపై నుంచి ప్రయాణించాలి. కానీ వంతెన లేక గ్రామస్థులు, ప్రయాణికులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వాగు పై ప్రయాణించడానికి తాత్కాలిక రోడ్డును ప్రతి ఏటా పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసుకుంటున్నారు. వానాకాలంలో కురిసిన వర్షాలతో వాగు ప్రవహించిన సమయంలో సమస్య ఎక్కువగా ఉంటుంది. అయినా ప్రతీ వానాకాలంలో కురిసిన వర్షాలకు వరదలు ఉధృతంగా ప్రవహించడంతో ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక రోడ్డు కొట్టుపోవడంతో ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. గత స్థానిక ఎన్నికల సమయంలో గ్రామస్థుల సమస్యను పరిష్కరించాలని కోరగా వాగుపై వంతెన నిర్మాణం చేస్తానని అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నిధులు కేటాయించి వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతలోనే ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో బిల్లులో ఎక్కడ ఆటంకాలు ఎదురవుతాయోనని కాంట్రాక్టర్ పనులు ప్రారంభించేందుకు రావడం లేదని సమాచారం. వంతెన ఎప్పుడు నిర్మాణమవుతుందోనని గ్రామస్థులు, ప్రజలు ఎదురుచూస్తున్నారు.


కోండ్రికర్లలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు

● ఇబ్బందులు పరిష్కరించాలి...

గ్రామంలోని వాగుపై వంతెన నిర్మాణం ఏర్పాటు చేసి ఇబ్బందులు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. వంతెనకు అవతలి వైపున ఉన్న గ్రామాలకు, పొలాలకు రైతులు పోయేందుకు ఇబ్బందులు పడకుండా గతంలో మాజీ ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టు పొందిన వారు పనులు ప్రారంభించకుండా జాప్యం చేస్తున్నారు. మళ్లీ వర్షాకాలానికి ముందే వంతెన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా అధికారులు దృష్టి సారించి పనులు పూర్తయ్యేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.


కోరుట్లలో కృష్ణుడు, రాముడి ఆకారంలో గణపతి విగ్రహాలు..


జగిత్యాలలో పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి ఈశ్వర్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ వసంత


మెట్‌పల్లిలో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు


రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

కొలువుదీరిన గణనాథులు

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథులను భక్తులు దర్శించుకున్నారు. డప్పు చప్పుళ్ల మధ్య వినాయకుడిని ఊరేగిస్తూ మండపాలకు తీసుకొచ్చారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన మండపాల్లో వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వినాయకులను ఏర్పాటు చేసి సంబరంగా ఉత్సవాలను ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయా మండపాల్లో పూజల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నేవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పలు చోట్ల నిర్వాహకులు ప్రత్యేక గణపతులను ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకున్నారు. చిన్నపిల్లలు, మహిళలు ఉత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మికత నెలకొంది.

-ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్


ధర్మపురిలో పూజల్లో పాల్గొన్న విప్ అడ్లూరి


కథలాపూర్‌లో ప్రత్యేక పూజల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్


మల్యాలలో ఆకట్టుకుంటున్న గణనాథులు


జగిత్యాల ప్రెస్‌భవన్‌లో ..


ధర్మపురిలో పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి ఈశ్వర్


కోరుట్లలో మట్టి గణపతులను అందిస్తున్న కౌన్సిలర్ ఆడెపు కమల


కొడిమ్యాల మండలంలోని ఆలయంలో వినాయకుడు


పెగడపల్లిలో గణపతికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


మెట్‌పల్లి మండలం వెల్లుల్లలో మట్టి గణపతి..


బీర్‌పూర్‌లో గణనాథుడు..


పైడిపల్లిలో విప్ అడ్లూరిని సన్మానిస్తున్న మండప నిర్వాహకులు

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగరావు

మెట్‌పల్లి, సెప్టెంబర్ 8(ఇబ్రహీంపట్నం) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. యువత చెచెడు వ్యసనాలకు బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో మత్తు పదార్థాల వినియోగం పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

'అభివృద్ధిని అడ్డుకోవడం సరైంది కాదు'

గొల్లపల్లి, సెప్టెంబరు 8: గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామంలో నూతనంగా బాయిల్డ్ రైస్‌మిల్లు నిర్మాణానికి కొందరు పూనుకుంటే గ్రామానికి చెందిన కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకోవడానికి ప్రయత్నించడం సరైంది కాదని, గ్రామానికి చెందిన పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలో వెంగళాపూర్ గ్రామానికి చెందిన పలువురు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ రెవెన్యూ బాయిల్డ్ రైస్‌మిల్లును నిర్మిస్తే గ్రామానికి వచ్చే నష్టం ఏమీ లేదని, అయినప్పటికీ కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ రైస్ మిల్లు నిర్మాణాన్ని ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో రంగు శ్రీనివాస్ గౌడ్, రంగు రవి గౌడ్, రంగు సత్తన్న గౌడ్, రాసమల్ల సురేష్, కట్కూరి మల్లేష్ పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ



మట్టి గణపతులు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

కోరుట్ల, సెప్టెంబరు 8 : వినాయక చవితి సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య-అనిల్ స్థానిక ప్రజలకు మట్టి గణపతులను అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ తిరుపతి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా చైర్‌పర్సన్ అన్నం లావణ్య పాల్గొన్ని పంపిణీ చేశారు. మట్టి గణపతి ప్రతిష్ఠాపన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గ సభ్యులు, నాయకులు పల్గొన్నారు.

ఎస్సారెస్పీ ప్రాజెక్టు వద్ద ఒకరి గల్లంతు

కోరుట్ల, సెప్టెంబరు 8 : పట్టణంలోని గంగపేట నివాసీ ఇలియాస్ ఖాన్ మేనల్లుడు ఫిరోజు (28) అనే యువకుడు శనివారం నిజామాబాదు జిల్లా శ్రీరాంప్రాజెక్టు వద్ద గల్లంతు అయ్యాడు. ఫిరోజు ముంబైకి చెందిన యువకుడు. పట్టణంలోని గంగాపేట నివాసం ఉంటున్న ఇలియాస్‌ఖాన్‌కు సోదరి కుమారుడు. ఇటీవల చెల్లితో పాటు ఫిరోజు కోరుట్ల పట్టణానికి వచ్చాడు. ఈ క్రమంలో బంధులతో కలిసి ఫిరోజ్ ప్రాజెక్టు చూసేందుకు వెళ్లాడు. ప్రాజెక్టు గేట్ల కింది ప్రాంతంలో నీటిలో పడి గల్లంతు అయినట్లు బంధువులు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఎండపల్లి, సెప్టెంబర్ 8: మండలంలోని కొత్తపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2001-2002 బ్యాచ్ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం అందరు సహపంక్తి భోజనం చేశారు. పొద్దుట నుంచి సాయంత్రం వరకు మిత్రులతో కలిసి రోజంతా గడిపారు. ఈ కార్యక్రమంలో వేముల మధుకర్ గౌడ్, అశోక్, సతీష్, రమేష్, నిమ్మ దేవేందర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

రైతుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, సెప్టెంబరు 8: రైతుల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఇటీవల నూతనంగా నియమితులైన గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో లక్ష్మణ్ కుమార్‌ను కలిశారు. తన నియామకానికి కృషి చేసినందుకు పూల మొక్కలు అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేకంగా అభినందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టబోతున్న పాలకవర్గం రైతుల మన్ననలు పొందేలా పని చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు తిరుపతి, కొమురయ్య, నర్సయ్య, లక్ష్మణ్ రావు, సురేందర్ రెడ్డి, నాయకులు గంగాధర్, సత్యనారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.


పాలకవర్గాన్ని అభినందిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్

విప్‌ను కలిసిన ఏఎంసీ చైర్మన్

వెల్గటూర్, సెప్టెంబరు 8: వెల్గటూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నియామకమైన గోపిక జితేంధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ తిరుపతిలు ఆదివారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. తన నియామకానికి సహకరించిన విప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, మెరుగు మురళి, పోలోజు శ్రీనివాస్, తిరుపతి, రమేష్, వెంకట స్వామి, దబ్బ స్వామి పాల్గొన్నారు.

'వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తాం'

మెట్‌పల్లి, సెప్టెంబర్ 8(ఇబ్రహీంపట్నం) : వచ్చే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ జెండా ఎగురవేస్తామని బీజేపీ సంయుక్త మోర్చా జిల్లా కన్వీనర్ దొనికెల నవీన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యలయంలో బీజేపీసంయుక్త మోర్చా ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బీజేపీ కార్యకర్త కష్టపడి అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేయాలని కోరారు. దేశంలో మూడవవ సారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు సభ్యత్వ నమోదులు వేగవంతం చేయాలన్నారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కాగ బీజేపీ కౌన్సిలర్ మర్రిపోచయ్య ఇటీవల మరణించగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాద గిరిబాబు, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేం ధర్‌గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, నాయకులు రంజిత్, శ్రీనివాస్, సాయిచంద్ పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉండి ఆదుకుంటా

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, సెప్టెంబరు 8: ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో అందరికీ అందుబా టులో ఉండి ఆదుకుంటానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ఆదివారం మండలంలోని పైడిపల్లి గ్రామంలో ద్వారక ఫౌండేషన్ సౌజన్యంతో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గాలి హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్, రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపధ్యంలో ప్రబలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని, ఉచిత మందులు, టెస్ట్ కిట్లు అందు బాటులో ఉంటాయని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించు కో వాలని సూచించారు. ఎవరికి కష్టం వచ్చినా తనను నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గోపిక జితేందర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి, మెరుగు మురళి, పూదరి రమేష్, కూన సంతోష్, రాజమౌళి, రాయ మల్లు, గాలి పర్వతాలు పాల్గొన్నారు.


పైడిపల్లిలో ఆరోగ్య కార్డులు అందజేస్తున్న విప్ అడ్లూరి

వినాయక నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి, సెప్టెంబర్ 8(ఇబ్రహీంపట్నం) : వినాయక చవితి నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి సూచించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అనుమతులు లేకుండ డీజేలు ఏర్పాటు చేసిన 4 డీజేలను సీజ్ చేసినట్లు తెలిపారు. నవ రాత్రులలో, నిమజ్జన సమయంలో డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. నిమజ్జన సమయంలో డీజేలు ఏర్పాటు చేసుకోవాలంటే తప్పనిసారిగా మెట్‌పల్లి డీఎస్పీ అనుమతి తీసుకోవాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎలాంటి అవాంచనీయ సంఘటనాలు జరుగకుండ జాగ్రత్తలు తీసు కోవాలని కోరారు.

మెట్‌పల్లి రూరల్: గణేష్ మండపాల్లో డీజేలు పెడితే కఠిన చర్యలు తప్ప వని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మండలంలోని వెల్లుల్ల, వేంపేట గ్రామాల్లోని గణేష్ మండపాలను సందర్శించి ఏర్పాటు చేసిన డీజే సౌండ్ బాక్స్‌లను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి, నిర్వహకులను తహసీల్దార్ ముందు బైండోవర్ పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉన్నత అధికారులు విధించిన నిబంధనలను వినాయక మంటపాల నిర్వాహకులు తప్పకుండా పాటించాలన్నారు. మండపాల వద్ద స్థాయికి మించి సౌండ్ పొల్యూషన్‌కు పాల్పడిన, అసభ్య నృత్యాలు చేయడం, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని నిర్వహకులకు పిలుపునిచ్చారు.

సంక్షిప్త సమాచారం

రాయికల్: రాయికల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా నాగమల్ల శ్రీకర్, ప్రధాన కార్యదర్శిగా సింగిడి శంకరయ్యలు ఎన్నికయ్యారు. ఆదివారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎండీ ముజాఫర్, ఉపాధ్యక్షునిగా మచ్చ శేఖర్, కోశాధికారిగా గుర్రాల వేణు, కార్యవర్గ సభ్యులుగా బొమ్మకంటి వెంకటరమణ, పటేల్ నరేందర్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, వాసరి రవి యాదవ్, వాసం లింబాద్రి, ఎనుగంటి రవి, నాగిరెడ్డి రఘుపతి రెడ్డిలు ఎన్నికయ్యారు.

కొడిమ్యాల,: మండల కేంద్రంలో వినాయక చవితి పండగను పురస్కరించుకొని శనివారం బీజేపీ నాయకులు సింగిరెడ్డి వసంతతిరుపతిరెడ్డి 150 మందికి మట్టి గణపతులను పంపిణీ చేశా రు.

మెట్‌పల్లి(ఇబ్రహీంపట్నం) : పీసీసీ అధ్యక్షుడిగా నియామితులైన బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను ఆదివారం మెట్‌పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి రాము, టీపీసీసీ గీత సెల్ రాష్ట్ర కన్వీనర్ చెర్లపల్లి ఆనంద్‌గౌడ్‌లు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసారు. పూలమాల, శాలువతో సత్కారించి ఘనంగా సన్మానించారు.

భీమారం: మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో జిర్ఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సాయి గణేష్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి పైగా రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

గొల్లపల్లి: కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో అర్జున అవార్డు గ్రహీత రవికాంత్ రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు ఆదివారం కలిశారు.

ధర్మపురి: ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన బద్ది గంగాధర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రూ 11,500 ఆర్థికసాయం ఆదివారం అందించారు.

జగిత్యాల అర్బన్: కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే అష్టమ దుర్గాశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా సోమవారం వేద బ్రాహ్మణుల సమక్షంలో శ్రీమాన్ నంభి వేణుగోపాలాచార్య కౌశిక ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ రూపకల్పనకు అంకురార్పణ చేశారు. కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో 3 అక్టోబర్ నుంచి 13 అక్టోబర్ వరకు అష్టమ దుర్గశరన్నావరా త్రోత్సవాల సందర్భంగా పట్టణంలోని అష్టలక్ష్మీ దేవాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుతాయని తెలిపారు.

కోరుట్ల : పట్టణంలోని గణపతి విక్రయ కేంద్రాల వద్ద శనివారం రాత్రి గొడవ చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. విగ్రహం సరైన సమయంలో ఇవ్వలేదన్న ఆగ్రహంతో మెట్‌పల్లి పట్టణానికి చెందిన యువకులు విక్రయ కేంద్రాల నిర్వాహ కులను నిలదీసారు. రెండు వర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుని గొడవకు దారి తీసింది. దీంతో ఇరు వర్గాలు ఒకరిపై ఇకరు కర్రలతో దాడులు చేసుకున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం విక్రయ కేంద్రాల నిర్వాహకులపై మెట్‌పల్లి పట్టణానికి చెందిన యువకుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ చేపట్టారు. గొడవలో ఇరువర్గాలకు చెందిన వారు గాయపడ్డట్లు సమాచారం.

వెల్గటూర్: సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం స్తంభంపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందజేశారు.

ధర్మపురి: ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బోండ్ల లక్ష్మణ్ (30) అనే వ్యక్తి శనివారం గోదావరి నదిలో మునిగి మృతి చెందాడు.